| SUBJECT CODE | SUBJECT | PAPER |
|---|---|---|
| **A-21-03** | **PUBLIC ADMINISTRATION** | **III** |

**HALL TICKET NUMBER**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

**OMR SHEET NUMBER**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | |

**QUESTION BOOKLET NUMBER**

| DURATION | MAXIMUM MARKS | NUMBER OF PAGES | NUMBER OF QUESTIONS |
|---|---|---|---|
| 2 HOUR 30 MINUTES | 150 | 32 | 75 |

This is to certify that, the entries made in the above portion are correctly written and verified.

**Candidate's Signature** **Name and Signature of Invigilator**

### Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of seventy five multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested **to open the booklet and compulsorily examine it as below** :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example** : (A) (B) ● (D)
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Answer Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. **The candidate must handover the OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily** and must not carry it with you outside the Examination Hall. The candidate is allowed to take away the carbon copy of OMR Sheet and used Question paper booklet at the end of the examination.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

### అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము డెబ్బైఐదు బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో <u>ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.</u>
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.
   **ఉదాహరణ :** (A) (B) ● (D)
   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. **పరీక్ష పూర్తయిన తర్వాత మీ OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్ష పర్యవేక్షకుడికి ఇవ్వాలి.** వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు. పరీక్ష పూర్తయిన తరువాత అభ్యర్థులు ప్రశ్న పత్రాన్ని, OMR పత్రం యొక్క కార్బన్ కాపీని తీసుకువెళ్లవచ్చు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

DO NOT WRITE HERE

# PUBLIC ADMINISTRATION

## పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్

## Paper – III

## పేపర్ – III

1. 'The science of muddling through' or the incremental nature of desired policy changes is a phrase coined by

   (A) Y. Dror

   (B) R. Likert

   (C) Charles Lindblom

   (D) Aaron Wildavsky

2. "Policy Science can be partly described as the discipline that searches for policy knowledge, that seeks general policy issue knowledge and policy-making knowledge and integrates them into a distinct study". Who amongst the following is associated with the above argument ?

   (A) Paul Appleby

   (B) Nicholas Henry

   (C) Michael Hill

   (D) Yehezekal Dror

3. The Prime Minister's office succeeded the office of

   (A) Secretary to Governor General

   (B) Secretary to the Viceroy's Executive Council

   (C) Secretary to the Cabinet Secretariat

   (D) Secretary to the Chief Executive Council

1. 'అనిశ్చితిలో ముందడుగుకు సంబంధించిన పరిజ్ఞానం' లేక అభిలషణీయ విధాన మార్పుల అంచలంచల స్వభావం అనే భావనను వ్యక్తీకరించినది

   (A) వై. డ్రార్

   (B) ఆర్. లికర్ట్

   (C) చార్లెస్ లిండ్‌బ్లూం

   (D) ఆరాన్ విల్డావిస్కీ

2. "విధాన పరిజ్ఞానాన్ని అన్వేషిస్తూ, సాధారణ విధాన సమస్యలకు, విధాన రూపకల్పనలకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని సంగ్రహించే ప్రత్యేక అధ్యయన క్షేత్రమే విధాన శాస్త్రమని పాక్షికంగా నిర్వచించవచ్చుని" తెలిపిన వ్యాఖ్యానం క్రింది వానిలో ఎవరికి వర్తిస్తుంది ?

   (A) పాల్ ఆపిల్‌బి

   (B) నికొలస్ హెన్రీ

   (C) మైఖేల్ హిల్

   (D) ఎజెకల్ డ్రార్

3. ఈ క్రింది వాటిలో దేనికి బదులుగా నేటి ప్రధానమంత్రి కార్యాలయం ఉన్నది ?

   (A) గవర్నర్ జనరల్ కార్యదర్శి

   (B) వైస్రాయ్ కార్య నిర్వాహక మండలి కార్యదర్శి

   (C) కాబినెట్ సచివాలయ కార్యదర్శి

   (D) ముఖ్య కార్య నిర్వాహక మండలి కార్యదర్శి

4. In India, the portfolio system was introduced by

(A) Lord Cornwallis

(B) Lord Dalhousie

(C) Lord Canning

(D) Lord Wellesley

5. Match the following by choosing the correct answer code.

| List – I | List – II |
|---|---|
| 1. State Administration | A. Divisional Commissioner |
| 2. Regional Administration | B. District Collector |
| 3. Revenue Administration | C. Chief Secretary |
| 4. District Administration | D. Chairperson, Board of Revenue |

**Codes :**

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (A) | C | A | D | B |
| (B) | C | A | B | D |
| (C) | A | C | B | D |
| (D) | A | C | D | B |

6. Which one of following <u>is not</u> one of the Social Security Acts in India ?

(A) Workmen's Compensation Act, 1923

(B) Employee's State Insurance Act, 1948

(C) Employee's Provident Fund Act, 1952

(D) Industries (Development and Regulation) Act, 1951

4. భారతదేశంలో పోర్టుఫోలియో విధానాన్ని మొదటిసారి ప్రవేశపెట్టింది ఎవరు ?

(A) లార్డ్ కార్న్ వాలిస్

(B) లార్డ్ డల్‌హౌసి

(C) లార్డ్ కానింగ్

(D) లార్డ్ వెల్లస్లీ

5. సరియైన జవాబు కోడును గుర్తించడం ద్వారా జాబితా – I లోని అంశాల్ని జాబితా – II లోని అంశాలతో జతపరచుము.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| 1. రాష్ట్రపాలన | A. డివిజనల్ కమీషనర్ |
| 2. ప్రాంతీయ పాలన | B. జిల్లా కలెక్టర్ |
| 3. రెవెన్యూ పాలన | C. ముఖ్య కార్యదర్శి |
| 4. జిల్లా పాలన | D. రెవెన్యూ బోర్డు చైర్మన్ |

కోడ్స్ :

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (A) | C | A | D | B |
| (B) | C | A | B | D |
| (C) | A | C | B | D |
| (D) | A | C | D | B |

6. క్రింది వాటిలో ఏది భారతదేశంలోని సామాజిక భద్రతా చట్టాల్లో ఒకటి కాదు ?

(A) పనివారల నష్టపరిహార చట్టం, 1923

(B) ఉద్యోగుల రాజ్య ప్రభుత్వ బీమా చట్టం, 1948

(C) ఉద్యోగుల భవిష్య నిధి చట్టం, 1952

(D) పరిశ్రమల (అభివృద్ధి, రెగ్యులేషన్) చట్టం, 1951

**7.** The first National Health Policy in India was adopted in the year

(A) 1983

(B) 2000

(C) 2010

(D) 1987

**8.** Match the contents of List I with those in the List II by identifying the correct answer code.

| List – I | List – II |
|---|---|
| 1. Division of work | A. Unity is strength |
| 2. Unity of direction | B. Specialization |
| 3. Discipline | C. One head and one plan |
| 4. Esprit de Corps | D. Outward marks of respect |
| | E. Justice tempered with kindness |

**Codes :**

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (A) | C | B | D | A |
| (B) | A | C | D | E |
| (C) | B | C | D | A |
| (D) | A | C | E | D |

**7.** భారతదేశంలో మొదటి జాతీయ ఆరోగ్య విధానం అమలుపరచిన సంవత్సరం

(A) 1983

(B) 2000

(C) 2010

(D) 1987

**8.** సరియైన కోడును గుర్తించడం ద్వారా జాబితా ఒకటిలోని అంశాలను జాబితా రెండులోని అంశాలతో జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| 1. పని విభజన | A. ఐకమత్యమే బలం |
| 2. నిర్దేశనా ఏకత్వం | B. ప్రత్యేకీకరణ |
| 3. క్రమశిక్షణ | C. ఒక పథకానికి ఒక అధికారి |
| 4. దళోత్సాహం | D. పైకి కనిపించే గౌరవ వ్యక్తీకరణ గుర్తులు |
| | E. దయార్ద్రతతో కూడిన న్యాయం |

కోడ్స్ :

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (A) | C | B | D | A |
| (B) | A | C | D | E |
| (C) | B | C | D | A |
| (D) | A | C | E | D |

9. Which one is NOT the characteristic of a Prismatic Society ?

(A) Selectivism

(B) Attainment

(C) Particularism

(D) Poly-functionalism

10. The Right to Information Act of India has not only galvanised the administrative system, but has also redefined the concept of

(A) Administration

(B) Governance

(C) Accountability

(D) Unity of Command

11. Which of the following conditions do not ensure the independence of the Comptroller and Auditor General of India ?

(1) Dependence for administrative expenses

(2) The salary and conditions of the CAG cannot be varied to his disadvantage after he is appointed

(3) The powers and condition of service of the CAG are prescribed by the President in consultation with the Parliament

(4) The CAG can be removed by a constitutional procedure by President

**Codes :**

(A) 1, 3 (B) 2, 4

(C) 2, 3 (D) 1, 4

9. పారదర్శనిక సమాజ లక్షణం కానిదేది ?

(A) ఎంపిక వాదం

(B) సాధించుట

(C) ప్రత్యేకతా వాదం

(D) బహుళ విధుల దృక్పథం

10. భారత సమాచార హక్కు చట్టం పాలనా వ్యవస్థను కార్యోన్ముఖం చేయుటవేంగాకుండా ఈ భావనను పునర్నిర్వచించెను.

(A) పాలన

(B) పరిపాలనా ప్రక్రియ

(C) జవాబుదారీతనం

(D) ఆజ్ఞా ఏకత్వం

11. కింది వాటిలో కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) యొక్క స్వతంత్ర ప్రతిపత్తిని ధృవీకరించలేని అంశాలు ఏవి ?

(1) పాలనా వ్యయం కొరకు ఆధారపడటం

(2) కాగ్ వేతనం, ఉద్యోగ నియమాలను పదవీకాల మందు ప్రతికూలముగా మార్పు చేయు అవకాశం లేకుండుట

(3) కాగ్ అధికారాలు మరియు ఉద్యోగ నియమాలను పార్లమెంట్‌ను సంప్రదించి రాష్ట్రపతి నిర్ణయించుట

(4) రాష్ట్రపతిచే రాజ్యాంగబద్ధమైన విధానం ద్వారా కాగ్‌ను పదవి నుంచి తొలగించే అవకాశముండుట

కోడ్స్ :

(A) 1, 3 (B) 2, 4

(C) 2, 3 (D) 1, 4

12. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of the above two identify the correct answer code.

**Assertion (A) :** Neutrality has been an important virtue of civil service.

**Reason (R) :** Neutrality is a tradition developed in Britain.

**Codes :**

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true and (R) is false

(D) (A) is false and (R) is true

13. A matter of urgent public importance is brought to the notice of Parliament through a

(A) Starred question

(B) Adjournment motion

(C) Cut motion

(D) No confidence motion

12. క్రింద రెండు ప్రకటనలివ్వబడినవి. ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తించడం ద్వారా సమాధానమిమ్ము.

**ప్రతిపాదన (A) :** తటస్థత అనేది పౌరోద్యోగుల ప్రధాన సుగుణము.

**హేతువు (R) :** తటస్థత అనేది బ్రిటన్‌లో పెంపొందిన సంప్రదాయం.

**కోడ్స్ :**

(A) (A), (R) రెండూ విడివిడిగా సరియైనవి మరియు (R), (A) కు సరియగు వివరణ

(B) (A), (R) రెండూ విడివిడిగా సరియైనవి కాని (R) (A) కు సరియగు వివరణ కాదు

(C) (A) ఒప్పు కాగా (R) తప్పు

(D) (A) తప్పు కాగా (R) ఒప్పు

13. ఏదేని ఒక తక్షణ ప్రజా ప్రాధాన్యత కలిగిన అంశాన్ని పార్లమెంటు దృష్టికి తేవడానికి ఉపయోగించే పద్ధతి

(A) నక్షత్ర మార్కు ప్రశ్న

(B) వాయిద తీర్మానం

(C) కోత తీర్మానం

(D) అవిశ్వాస తీర్మానం

**14.** Social accountability initiatives were introduced in India with the pressure from

(A) MKSS

(B) CRY

(C) Oxfam

(D) Seva

**15.** In which of the following countries does the financial year begin on the $1^{st}$ of January ?

(A) France

(B) Sweden

(C) U.S.A.

(D) None of the above

**16.** In which of the following recommendations, did the Ashok Mehta Committee differ from the Balwantray Mehta Committee? (Identify the answer code having the correct answer)

(1) Two-tier system of Panchayati Raj

(2) Official participation of political parties at all levels of Panchayat elections

(3) Zilla Parishad as the Executive body

(4) Entrusting development functions to the Zilla Parishad

Select the correct answer using the codes given.

**Codes :**

(A) 1, 2, 4 (B) 1, 2, 3

(C) 1, 2 (D) 1, 3, 4

**14.** భారతదేశంలో ప్రవేశపెట్టిన సామాజిక జవాబుదారీతనం ఏర్పాటు చొరవకు ప్రధానంగా ఒత్తిడి తెచ్చినది

(A) యమ్.కె.యస్.యస్.

(B) సి.ఆర్.వై.

(C) ఆక్స్‌ఫామ్

(D) సేవా

**15.** ఈ క్రింద పేర్కొన్న వాటిలో ఏ దేశంలో జనవరి మొదటి తేది నుండి ఆర్థిక సంవత్సరం మొదలవుతుంది ?

(A) ఫ్రాన్సు

(B) స్వీడన్

(C) యు.ఎస్.ఎ.

(D) పైవేవీ కాదు

**16.** క్రింద పేర్కొన్న సిఫారసులలో వేటి విషయంలో అశోక్ మెహత కమిటీ బల్వంతరామ్ మెహత కమిటీతో విభేదించింది ?

(1) రెండు అంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ

(2) పంచాయితీ రాజ్ అన్ని స్థాయిల ఎన్నికలలో రాజకీయ పార్టీలు అధికారికంగా పాల్గొనడం

(3) కార్య నిర్వాహక సంస్థగా జిల్లా పరిషత్తు

(4) అభివృద్ధి విధులను జిల్లా పరిషత్తుకు బదలాయించడం

కింద పేర్కొన్న కోడులు (సూచికల) సహాయంతో సరియైన జవాబును గుర్తించండి.

**కోడ్స్ :**

(A) 1, 2, 4 (B) 1, 2, 3

(C) 1, 2 (D) 1, 3, 4

17. Which of the following States has made a provision for the recall of the members of the Gram Panchayat by the Gram Sabha ?

(A) Madhya Pradesh

(B) Karnataka

(C) West Bengal

(D) Odisha

18. Ramsay Mac Donald compared one of the following officer to a tortoise on whose back stood the elephant of the Government of India. Who is that officer ?

(A) District Collector

(B) Governor-General of India

(C) Revenue Secretary

(D) Director General of Police

19. The Committee to identify the creamy layer in 1993 was appointed under the Chairmanship of

(A) Justice Punnaiah

(B) Justice Ram Nandan Prasad

(C) Justice Bhagawati

(D) Justice Venkatachalaiah

17. పనిచేయని గ్రామ సభ్యులను రీకాల్ చేసి (వెనక్కి తీసుకునే) సదుపాయాన్ని గ్రామ సభకు కల్పించిన రాష్ట్రం ఏది ?

(A) మధ్యప్రదేశ్

(B) కర్నాటక

(C) పశ్చిమ బెంగాల్

(D) ఒడీషా

18. కింద పేర్కొన్న ఒక అధికారిని రామ్‌సె మాక్ డొనాల్డ్ భారత ప్రభుత్వం అనే ఏనుగును తన వీపు పై మోస్తున్న తాబేలుతో పోల్చాడు. ఆ అధికారి ఎవరు ?

(A) జిల్లా కలెక్టర్

(B) భారత గవర్నర్ జనరల్

(C) రెవెన్యూ కార్యదర్శి

(D) డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు

19. సంపన్న శ్రేణిని గుర్తించడానికి 1993 లో నియమించబడిన సంఘం ఎవరి అధ్యక్షతన ఏర్పాటైంది ?

(A) జస్టీస్ పున్నయ్య

(B) జస్టీస్ రాం నందన్ ప్రసాద్

(C) జస్టీస్ భగవతి

(D) జస్టీస్ వెంకటాచలయ్య

**20.** The 'general system theory' owes its origin to

(A) Max Weber

(B) Ludwig Von Bertalanfy

(C) Henri Fayol

(D) F. W. Taylor

**21.** Karl Marx regarded bureaucracy as

(A) Instrument of government

(B) A medium of policy implementation

(C) An instrument of rating elite for promoting their particular interest

(D) An instrument of the nobles for promoting their particular interest

**22.** Article 275 of the Indian Constitution deals with

(A) Shared taxes between the Union and the States

(B) Grants-in-aid to the States

(C) Discretionary transfer of finances to the States

(D) None of the above

**23.** The Central Bureau of Investigation (CBI) was established in the year 1963 under the

(A) Special Police Establishment Act, 1946

(B) Delhi Establishment Act, 1946

(C) Delhi Special Police Establishment Act, 1946

(D) Delhi Police Establishment Act, 1946

**20.** 'సాధారణ వ్యవస్థల సిద్ధాంతం' ఆవిర్భావానికి కారణం

(A) మాక్స్ వెబర్

(B) లుడ్విగ్ వాన్ బెర్టలాన్ఫీ

(C) హెన్రీ ఫేయల్

(D) ఎఫ్. డబ్ల్యూ. టేలర్

**21.** కార్ల్ మార్క్స్ ప్రకారం ఉద్యోగిస్వామ్యం అంటే

(A) ప్రభుత్వ సాధనం

(B) విధాన అమలు మాధ్యమం

(C) పాలక శిష్ట వర్గాలు వారి ప్రత్యేక ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఒక సాధనంగా పనిచేస్తుంది

(D) ప్రభువర్గాలు వారి ప్రత్యేక ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఒక సాధనం

**22.** భారత రాజ్యాంగంలోని 275 వ అధికరణం క్రింది వాటిలో దేనిని తెలియజేస్తుంది ?

(A) కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య పంచుకోవలసిన పన్నుల గురించి

(B) రాష్ట్రాలకిచ్చే ఆర్థిక సహాయం గ్రాంట్లు గురించి

(C) రాష్ట్రాలకు విచక్షణాయుత ఆర్థిక వనరుల బదిలీ గురించి

(D) పైవేవీ కావు

**23.** 1963 లో ఏర్పాటు చేయబడిన కేంద్రీయ నేర పరిశోధన సంస్థ (CBI) దేని ఆధారంగా ఏర్పాటు చేయబడింది

(A) ప్రత్యేక పోలీసు వ్యవస్థ చట్టం, 1946

(B) ఢిల్లీ వ్యవస్థ చట్టం, 1946

(C) ఢిల్లీ ప్రత్యేక పోలీసు వ్యవస్థ చట్టం, 1946

(D) ఢిల్లీ పోలీసు వ్యవస్థ చట్టం, 1946

**24.** Merit system in U.S.A. administration was introduced following the assassination of

(A) John F. Kennedy

(B) Abraham Lincoln

(C) Ulysses S. Grant

(D) James A. Garfield

**25.** The 'KAVERI' programme in Karnataka is related to

(A) I.T. Training courses

(B) Registration of Deeds

(C) Digitalization of Land Records

(D) Cauvery river water dispute

**26.** According to Chester Barnard, efficiency relates to

(A) Achieving organizational goals

(B) Satisfying individual motives

(C) Adapting to the environment

(D) Motivating employees

**24.** ఎవరి హత్యోదంతం తరువాత అమెరికా సంయుక్త రాష్ట్రాల పాలనలో యోగ్యత పద్ధతి ప్రవేశపెట్టబడింది ?

(A) జాన్. ఎఫ్. కెన్నడి

(B) అబ్రహం లింకన్

(C) యూలిసెస్ ఎస్. గ్రాంట్

(D) జేమ్స్ ఎ. గార్‌ఫీల్డ్

**25.** కర్ణాటకలోని 'కావేరి' పథకం దేనికి సంబంధించినది ?

(A) సమాచార సాంకేతిక పరిజ్ఞానం శిక్షణ కోర్సులకు

(B) ఒప్పందాల రిజిస్ట్రేషన్ (నమోదు)

(C) భూ దస్తావేజుల సంక్షిప్తీకరణ (Digitalization)

(D) కావేరి నదీ జలాల వివాదం

**26.** చెస్టర్ బర్నార్డ్ ప్రకారం 'సామర్థ్యం' అంటే

(A) వ్యవస్థ లక్ష్యాలను సాధించడం

(B) వ్యక్తిగత ప్రయోజనాలను సంతృప్తిపరచడం

(C) పరిసరాలకు అనుగుణంగా మసలుకోవడం

(D) ఉద్యోగులను ప్రేరేపించడం

27. Given below are two statements, one labeled as Assertion (A) and the other labeled as Reason (R). In the context of these identify the code which has the correct answer.

**Assertion (A)** : Judicial control over administration emanates from the principle of judicial review.

**Reason (R)** : Judicial Review means the power of the court to declare the laws of the government as invalid, if they are against the constitution.

**Codes :**

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

28. The Inter-State Council was established by

(A) An Executive order

(B) A resolution of the Cabinet

(C) A Constitutional provision

(D) A law passed by the Parliament

29. One of the theories, having a major influence on Public Administration discipline and profession advocates institutional pluralism and stresses on democratic administration. Identify the theory

(A) Human Relations Theory

(B) Maturity-Immaturity Theory

(C) Acceptance Theory

(D) Public Choice Theory

27. క్రింద రెండు ప్రకటనలివ్వబడినవి. ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానపు కోడును గుర్తింపుము.

**ప్రతిపాదన (A)** : న్యాయ సమీక్ష సూత్రం నుండి పాలన పై న్యాయ నియంత్రణ అనేది వచ్చింది.

**హేతువు (R)** : రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా చేసిన ప్రభుత్వ చట్టాలు చెల్ల నేరవని చెప్పే అధికారం న్యాయస్థానాలు కలిగియుండటమే న్యాయ సమీక్ష.

**కోడ్స్ :**

(A) (A) మరియు (R) రెండూ విడివిడిగా సరియైనవే మరియు (R), (A) కు సరియైన వివరణ

(B) (A), (R) రెండూ విడివిడిగా సరియైనవే కాని (R), (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) సరియైనది కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) సరియైనది

28. అంతర్ రాష్ట్రమండలి దీని ద్వారా స్థాపించబడింది

(A) కార్య నిర్వాహక ఆజ్ఞమేరకు

(B) క్యాబినెట్ తీర్మానంమేరకు

(C) రాజ్యాంగ ప్రకరణంమేరకు

(D) పార్లమెంటు చేసిన చట్టంమేరకు

29. ఈ క్రింద పేర్కొన్న సిద్ధాంతాలలో ఏది ప్రభుత్వపాలనా శాస్త్రం మరియు వృత్తి పై ఎక్కువ ప్రభావం కనబరిచి సంస్థాగత బహుళవాదాన్ని సమర్థిస్తూ ప్రజాస్వామ్య పాలనను నొక్కివక్కానిస్తుంది ?

(A) మానవ సంబంధాల సిద్ధాంతం

(B) పరిపక్వత – అపరిపక్వత సిద్ధాంతం

(C) సమ్మతి సిద్ధాంతం

(D) ప్రజాభీష్ట సిద్ధాంతం

30. The purpose of the writ of Habeas Corpus is

(A) To ensure compliance of an official duty

(B) To prevent a lower court from usurping jurisdiction

(C) To inquire into the legality of claim to a public office

(D) To protect individual liberty against arbitrary detention

30. హేబియస్ కార్పస్ అనే రిట్ ఉద్దేశం

(A) అధికార విధికి అంగీకారాన్ని కలిగించడం

(B) క్రింది న్యాయస్థానం న్యాయ పరిధిలోకి రావడాన్ని నిరోధించడం

(C) ప్రభుత్వ పదవులకు సంబంధించిన న్యాయ పరిధి విషయంలో క్లెయిమ్‌ల విచారణ

(D) విచక్షణారహిత నిర్బంధానికి వ్యతిరేకంగా వ్యక్తి స్వేచ్ఛను పరిరక్షించడం

31. The idea of a senior civil service in U.S.A. on the lines of the British administrative class was first recommended by the

(A) First Hoover Commission

(B) Second Hoover Commission

(C) Taft Commission

(D) Maxwell Commission

31. బ్రిటీష్‌పాలనలోని సీనియర్ సివిల్ సర్వీసు మాదిరి అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కూడా ఏర్పాటు చేయడానికై మొదట సిఫారసు చేసింది

(A) మొదటి హూవర్ కమీషన్

(B) రెండవ హూవర్ కమీషన్

(C) టాఫ్ట్ కమీషన్

(D) మాక్స్‌వెల్ కమీషన్

32. On whose recommendations was the Planning Commission set up ? (Answer by choosing the correct answer code).

(1) S. N. Agarwal

(2) M. Visweswarayya

(3) Jamanlal Bajaj

(4) J. C. Kumarappa

**Codes :**

(A) 1, 2

(B) 3, 4

(C) 1, 2, 3, 4

(D) None of the above

32. ఎవరి సిఫారసుల మేరకు ప్రణాళికా సంఘం ఏర్పాటు చేయబడిందో సరియైన సమాధానపు కోడును గుర్తించడం ద్వారా తెలుపుము.

(1) ఎస్. ఎన్. అగర్‌వాల్

(2) ఎమ్. విశ్వేశ్వరయ్య

(3) జమన్‌లాల్ బజాజ్

(4) జె. సి. కుమారప్ప

**కోడ్స్ :**

(A) 1, 2

(B) 3, 4

(C) 1, 2, 3, 4

(D) పైవేవీ కావు

33. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these identify the code which has the correct answer.

**Assertion (A) :** Planning Commission has become a factor in the erosion of State autonomy.

**Reason (R) :** Planning Commission does not confine itself to formulation of plans and evaluation of plan performance.

**Codes :**

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true and (R) is false

(D) (A) is false and (R) is true

34. Which of the following are NOT the functions of the District Collector ?

(1) Conduct of Elections

(2) District Magistrate

(3) Protection of Law and Order

(4) Issue of Industrial licenses

**Codes :**

(A) 1, 2, 3, 4 (B) 2, 3, 4

(C) 3, 4 (D) 1 & 4

33. కింద రెండు ప్రకటనలున్నవి. ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానపు కోడును గుర్తించుము.

**ప్రతిపాదన (A) :** ప్రణాళికా సంఘం రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని హరించే కారకంగా మారింది.

**హేతువు (R) :** ప్రణాళికా సంఘం ప్రణాళికల రూపకల్పన, ప్రణాళికల పనితీరు మదింపుకు మాత్రమే పరిమితం కాదు

**కోడ్స్ :**

(A) (A), (R) రెండూ కూడా విడివిడిగా ఒప్పు మరియు (R), (A) కు సరియైన వివరణ

(B) (A), (R) రెండూ కూడా విడివిడిగా ఒప్పు మరియు (R), (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

34. క్రింది వాటిలో జిల్లా కలెక్టర్ విధులు కానివేవి ?

(1) ఎన్నికల నిర్వహణ

(2) జిల్లా మెజిస్ట్రేటుగా

(3) శాంతి, భద్రతల పరిరక్షణ

(4) పారిశ్రామిక లైసెన్సుల జారీ

**కోడ్స్ :**

(A) 1, 2, 3, 4 (B) 2, 3, 4

(C) 3, 4 (D) 1 మరియు 4

**35.** The Budget Division which is entrusted with the responsibility of preparing budget, is located in the Department of

(A) Revenue

(B) Expenditure

(C) Economic Affairs

(D) Financial services

**36.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these identify the code which has the correct answer.

**Assertion (A) :** A performance budget is a budget that uses activity classifications and performance measurements as its basic organizing principles.

**Reason (R) :** Performance budgeting is concerned with the efficient use of personnel and other resources to accomplish the agency's job.

**Codes :**

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true and (R) is false

(D) (A) is false and (R) is true

**35.** బడ్జెట్ తయారికి బాధ్యత వహించే బడ్జెట్ విభాగం ఈ శాఖలో ఉన్నది

(A) రెవెన్యూ శాఖ

(B) వ్యయ శాఖ

(C) ఆర్థిక వ్యవహారాల శాఖ

(D) విత్త సేవల శాఖ

**36.** క్రింద రెండు ప్రకటనలివ్వబడినవి. ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానపు కోడును గుర్తింపుము.

**ప్రతిపాదన (A) :** నిర్వర్తనాధార బడ్జెట్ అంటే కార్యక్రమ వర్గీకరణ, నిర్వర్తనా కొలమానాలు మౌలిక వ్యవస్థ నియమాలుగా ఉండే బడ్జెట్

**హేతువు (R) :** వ్యవస్థకు లభ్యమయ్యే ఉద్యోగులను, వనరులను సమర్థవంతంగా ఉపయోగించు కొని ఆ వ్యవస్థ లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశించబడినదీ నిర్వర్తనాధార బడ్జెటు.

**కోడ్స్ :**

(A) (A), (R) రెండూ కూడా విడివిడిగా ఒప్పు మరియు (R), (A) కు సరియైన వివరణ

(B) (A), (R) రెండూ కూడా విడివిడిగా ఒప్పు కాని (R), (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

37. The Police Act Drafting Committee, to replace the Police Act of 1861, was established under the Chairmanship of ___________ in 2005.

(A) Soli J. Sorabjee

(B) Dharma Vira

(C) F. J. Nariman

(D) K. F. Rustumji

38. Which one of the following is the first law on Freedom of Information ?

(A) Right to Information Act, India

(B) Freedom of Information Act, U.S.A.

(C) Freedom of Press Act of Sweden

(D) Freedom of Information Act, U.K.

39. Which one of the following committees assists the CAG in his work, that helps control the executive ?

(A) Public Accounts Committee

(B) Estimates Committee

(C) Cabinet Committee on Finance

(D) Cabinet Committee on Defence

40. Which one of the following is not a Constitutional body ?

(A) U.P.S.C.

(B) Finance Commission

(C) Election Commission

(D) University Grants Commission

37. 1861పోలీసు చట్టం స్థానంలో మరో చట్టం రూపకల్పనకు 2005 లో ఏర్పాటు చేయబడిన పోలీసు చట్టం ముసాయిదా కమిటీ ఎవరి అధ్యక్షతన నియమించబడింది ?

(A) సోలి. జె. సోరబ్జి

(B) ధర్మవీర

(C) ఎఫ్. జె. నారీమన్

(D) కె. ఎఫ్. రుస్తుంజి

38. సమాచార స్వేచ్ఛకు సంబంధించిన మొదటి చట్టం క్రింది వాటిలో ఏది ?

(A) భారత సమాచార హక్కు చట్టం

(B) అమెరికా సంయుక్త రాష్ట్రాల సమాచార స్వేచ్ఛ చట్టం

(C) స్వీడన్ పత్రిక స్వేచ్ఛా చట్టం

(D) బ్రిటన్ (యు.కె.) సమాచార స్వేచ్ఛ చట్టం

39. కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్‌కు (CAG) తన విధి నిర్వహణలో సహాయపడి, అధి కార్యనిర్వాహక వర్గాన్ని నియంత్రణ చేయడంలో సహాయపడే కమిటీ క్రింది వాటిలో ఏది ?

(A) ప్రభుత్వ ఖాతాల సంఘం

(B) అంచనాల సంఘం

(C) విత్తానికి సంబంధించిన కాబినెట్ కమిటీ

(D) రక్షణకు సంబంధించిన కాబినెట్ కమిటీ

40. క్రింది వాటిలో ఏది రాజ్యాంగబద్ధమైన సంస్థ కాదు ?

(A) యు.పి.ఎస్.సి.

(B) ఆర్థిక సంఘం

(C) ఎన్నికల సంఘం

(D) విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం

41. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these identify the code which has the correct answer code.

**Assertion (A) :** Neutrality is an important characteristic of Civil Service

**Reason (R) :** The concept of neutrality originated in U.S.A.

**Codes :**

(A) Both (A) and (R) are individually correct, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually correct, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

42. Arrange the following in chronological order of their origin by choosing the correct answer code.

(1) 1st Administrative Reforms Committee

(2) 3rd Minnobrook Conference

(3) K. Santhanam Committee

(4) Sarkaria Commission

**Codes :**

| | | | | |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 3 | 4 | 1 |
| (C) | 3 | 1 | 4 | 2 |
| (D) | 3 | 1 | 2 | 4 |

41. క్రింద పేర్కొన్న రెండు వాక్యాలలో ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానపు కోడును గుర్తింపుము.

**ప్రతిపాదన (A) :** తటస్థ అనేది సివిల్ సర్వీసుల ఒక ప్రధాన లక్షణం

**హేతువు (R) :** తటస్థతా భావన అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పుట్టినది

**కోడ్స్ :**

(A) (A), (R) రెండూ కూడా విడివిడిగా ఒప్పు మరియు (R), (A) కు సరియైన వివరణ

(B) (A), (R) రెండూ కూడా విడివిడిగా ఒప్పు మరియు (R), (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

42. క్రింది వాటిని వాటి ఏర్పాటు చేసిన వరుస ఆధారంగా కాలానుక్రమంగా చేర్చండి. (దీనికై సరియైన కోడును గుర్తింపుము).

(1) మొదటి పాలన సంస్కరణల సంఘం

(2) మూడవ మిన్నోబ్రూక్ సమావేశం

(3) కె. సంతానం కమిటీ

(4) సర్కారియా సంఘం

**కోడ్స్ :**

| | | | | |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 3 | 4 | 1 |
| (C) | 3 | 1 | 4 | 2 |
| (D) | 3 | 1 | 2 | 4 |

**43.** The emergence of the New Public Administration is associated with which one of the following ?

(A) Comparative Public Administration

(B) American Society of Public Administration

(C) Royal Institute of Public Administration

(D) Minnowbrook Conference

**44.** The origins of the Modern Civil Service in Great Britain could be traced to the

(A) Fulton Report

(B) Northcote-Trevelyan Report

(C) Crowther hunt Report

(D) McDonald Report

**45.** The principle of anonymity of the civil servants arises out of the

(A) Principle of impersonality

(B) Principle of ministerial responsibility

(C) Principle of professionality

(D) Principle of neutrality

**43.** నూతన ప్రభుత్వపాలన ఆవిర్భావం కింది వాటిలో దేనితో సంబంధం కలిగి ఉంది ?

(A) తులనాత్మక ప్రభుత్వ పాలన

(B) అమెరికన్ సొసైటీ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్

(C) రాయల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్

(D) మిన్నోబ్రూక్ సమావేశం

**44.** గ్రేట్ బ్రిటన్‌లోని ఆధునిక సివిల్ సర్వీసుల ఏర్పాటుకు మూలం

(A) ఫుల్‌టన్ నివేదిక

(B) నార్త్ కోట్ ట్రెవిల్యన్ నివేదిక

(C) క్రౌతర్ హంట్ నివేదిక

(D) మెకోడొనాల్డ్ నివేదిక

**45.** పౌరోద్యోగులకు చెందిన అనామకత్వ నియమం దేనివలన ఉత్పన్నమైంది ?

(A) అవ్యక్తిగతత్వ నియమం ద్వారా

(B) మంత్రిత్వ బాధ్యతా నియమం ద్వారా

(C) వృత్తిపరత నియమం ద్వారా

(D) తటస్థతా నియమం ద్వారా

**46.** Match List I with List II by choosing the correct answer from the codes given below

| **List – I** | **List – II** |
|---|---|
| 1. Hierarchy | A. Communication |
| 2. Coordination | B. Authority relations |
| 3. Unity of Command | C. Unity of direction |
| 4. Gangplank | D. Interrelating various parts of work |

**Codes :**

| | **1** | **2** | **3** | **4** |
|---|---|---|---|---|
| (A) | B | D | C | A |
| (B) | B | C | D | A |
| (C) | B | A | D | C |
| (D) | A | C | B | D |

**47.** Transformation from traditional administration to electronic administration results in

(A) More computers

(B) Efficiency in operations

(C) Capacity building of the employees

(D) Electronic formatting of the files

**48.** The local government unit with the largest geographical area in England is

(A) The Parish

(B) The County

(C) The Council

(D) The District

**46.** సరియైన కోడును గుర్తించడం ద్వారా మొదటి జాబితాలోని అంశాలను రెండవ జాబితాలోని అంశాలతో జతపరచుము.

| **మొదటి జాబితా** | **రెండవ జాబితా** |
|---|---|
| 1. క్రమానుగత శ్రేణి | A. ప్రసారాలు |
| 2. సమన్వయము | B. అధికార సంబంధాలు |
| 3. ఆజ్ఞా ఏకత్వం | C. నిర్దేశణా ఏకత్వం |
| 4. గాంగ్ ప్లాంక్ | D. పని యొక్క వివిధ భాగాలను అనుసంధానం చేయటం |

**కోడ్స్ :**

| | **1** | **2** | **3** | **4** |
|---|---|---|---|---|
| (A) | B | D | C | A |
| (B) | B | C | D | A |
| (C) | B | A | D | C |
| (D) | A | C | B | D |

**47.** సంప్రదాయపాలన ఎలక్ట్రానిక్ పాలనగా రూపాంతరం చెందటం వలన కలిగే ఫలితం

(A) కంప్యూటర్లు పెరుగడం

(B) కార్యకలాపాలలో సామర్థ్యం

(C) ఉద్యోగుల సశక్తీకరణ

(D) ఫైళ్ళను ఎలక్ట్రానిక్ రూపంలోకి మార్చుట

**48.** ఇంగ్లాండ్‌లోని ఎక్కువ భౌగోళిక విస్తీర్ణం కలిగిన స్థానిక ప్రభుత్వ యూనిట్ ఏది ?

(A) పారిష్

(B) కౌంటి

(C) కౌన్సిల్

(D) డిస్ట్రిక్ట్

49. Position classification can be problematic. A serious complaint in its practice is that it

(A) Creates too fewer levels in the organization

(B) Brings in loyalty to superior

(C) Dehumanises the employee

(D) None of the above

50. The 42nd Amendment of the Constitution added a chapter on

(A) The Preamble of the Constitution

(B) Fundamental Rights

(C) Fundamental Duties

(D) All the above

51. According to Simon, communication is a

(A) Natural process

(B) Everything

(C) Two-way process

(D) Upward process

52. The system of Police Administration in India owes its existence to the reforms in the administrative system initiated by

(A) Warren Hastings

(B) Cornwallis

(C) Wellesley

(D) Dalhousie

49. పదవీ ప్రాతిపదిక వర్గీకరణం సమస్యాత్మకం కావచ్చు. ఆచరణంలో దీనికి సంబంధించిన ఒక ముఖ్య ఫిర్యాదు ఏది ?

(A) వ్యవస్థలో అతి తక్కువ స్థాయిలను నెలకొల్పుట

(B) ఉన్నతోద్యోగికి విశ్వాసపాత్రులను కల్పించుట

(C) ఉద్యోగస్తునితో మానవతాంశమును నిర్మూలించుట

(D) పైన పేర్కొన్న ఏవీ కావు

50. 42 వ రాజ్యాంగ సవరణ దేనికి ఒక అధ్యాయాన్ని చేర్చింది ?

(A) రాజ్యాంగ పీఠికకు

(B) ప్రాథమిక హక్కులకు

(C) ప్రాథమిక విధులకు

(D) పైన పేర్కొన్నవన్నిటికీ

51. సైమన్ ప్రకారం ప్రసారాలు

(A) ఒక సహజ ప్రక్రియ

(B) ప్రతీది

(C) ఒక ద్విమార్గ ప్రక్రియ

(D) ఒక ఊర్ధ్వముఖ ప్రక్రియ

52. ఎవరి చొరవ వలన పాలనా వ్యవస్థలో సంస్కరణలు జరిగి భారతదేశంలోని పోలీసు పాలనా వ్యవస్థ ఏర్పడింది ?

(A) వారన్ హేస్టింగ్స్

(B) కారన్ వాలిస్

(C) వెల్లస్లీ

(D) డల్‌హౌసీ

53. Which one of the following is a function of the Union Pubic Service Commission ?

(A) Transfer of IAS officers

(B) Fixing the salary of Civil Servants

(C) Matters relating to Selection to All-India Services

(D) Promoting the officers of All-India Services

54. The Chief Secretary of a State is the head of

(A) Department of Home

(B) Department of Revenue

(C) Department of Agriculture

(D) None of the above

55. Initiating the study of Public Administration at the university level, by setting up an independent department of Public Administration and Local Self Government in 1949, was done by the

(A) Calcutta University

(B) Madras University

(C) Nagpur University

(D) Delhi University

53. ఈ దిగువ వానిలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ విధి ఏది ?

(A) ఐ.ఎ.యస్. అధికారుల బదలీ

(B) పౌరోద్యోగుల వేతన నిర్ధారణ

(C) అఖిల భారత సర్వీసుల ఎంపికకు సంబంధించిన అంశాలు

(D) అఖిల భారత సర్వీసుల అధికారులకు పదోన్నతి కల్పించుట

54. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి దేనికి అధిపతి ?

(A) హోమ్ శాఖ

(B) రెవెన్యూ శాఖ

(C) వ్యవసాయ శాఖ

(D) పైవేవియూ కాదు

55. ప్రభుత్వపాలన మరియు స్థానిక స్వపరిపాలన శాఖను విశ్వ విద్యాలయ స్థాయిలో స్వతంత్ర ప్రభుత్వపాలన శాస్త్ర శాఖగా ఏ విశ్వవిద్యాలయంలో 1949 లో ఏర్పరచటం ద్వారా ప్రభుత్వ పాలనా అధ్యయనాన్ని ప్రారంభించారు ?

(A) కలకత్తా విశ్వవిద్యాలయం

(B) మదరాసు విశ్వవిద్యాలయం

(C) నాగపూర్ విశ్వవిద్యాలయం

(D) ఢిల్లీ విశ్వవిద్యాలయం

56. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these identify the code which has the correct answer.

**Assertion (A)** : The Governor is the nominal head and does not have much to do.

**Reason (R)** : He has to abide by the decisions of the State Council of Ministers at all times.

**Codes :**

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

57. The objective of creating the Contingency Fund of India is to

(A) Meet surplus expenditure of the States

(B) Manage revenue deficit

(C) Meet urgent and unforeseen expenditure

(D) Give loans to States

56. క్రింద రెండు ప్రకటనలున్నవి. ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానమున్న కోడును గుర్తింపుము.

**ప్రతిపాదన (A)** : గవర్నరు నామమాత్రపు అధిపతి, చేయటానికి ఆయనకు పెద్దగా పని ఏమీవుండదు.

**హేతువు (R)** : అన్ని సందర్భాలలోను ఆయన రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయాలకు కట్టుబడివుండాల్సిందే

**కోడ్స్ :**

(A) (A), (R) లు రెండూ విడివిడిగా ఒప్పు మరియు (R), (A) కు సరైన వివరణ

(B) (A), (R) లు రెండు విడివిడిగా ఒప్పు కాని (R), (A) కు సరైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

57. భారత ఆగంతుక నిధిని ఏర్పాటు చేయు ఉద్దేశ్యమేమిటి ?

(A) రాష్ట్రాల యొక్క మిగులు వ్యయాల సర్దుబాటుకు

(B) రెవెన్యూ లోటును నిర్వహించుట

(C) అత్యవసర మరియు ఊహించని వ్యయం సర్దుబాటుకు

(D) రాష్ట్రాలకు రుణాలు ఇచ్చుటకు

**58.** Which one of the following is NOT true of the Money Bill ?

(A) It fulfills conditions under Art.110 of the Indian Constitution

(B) President's prior permission is not necessary to introduce it

(C) It has the approval of the Speaker

(D) It can be initiated only in Lok Sabha

**59.** The expenditure of the UPSC is

(A) Met from the special fund of India

(B) Charged to the Consolidated Fund of India

(C) Charged to the Public Account

(D) Charged to the Contingency Fund of India

**60.** Who, among the following, submitted, report on the structure and composition of the Council of Ministers at the Center in 1949 ?

(A) N. R. Pillai

(B) G. S. Bajpayee

(C) A. D. Gorwala

(D) Gopalswamy Iyyengar

**58.** ఈ దిగువ వాటిలో ద్రవ్య బిల్లుకు సంబంధించి ఏది యదార్థము కాదు ?

(A) ఇది భారత రాజ్యాంగ 110 వ అధికరణంలోని షరతులను నెరవేర్చును

(B) దీన్ని ప్రవేశపెట్టుటకు రాష్ట్రపతి యొక్క ముందస్తు అనుమతి అవసరం లేదు

(C) ఇది స్పీకర్ అనుమతి కలిగివుండాలి

(D) దీన్ని లోకసభలో మాత్రమే ప్రవేశపెట్టవచ్చు

**59.** యు.పి.యస్.సి. వ్యయము దేని నుండి సర్దుబాటగును ?

(A) భారత ప్రత్యేక నిధి నుండి

(B) భారత సంఘటిత నిధి నుండి

(C) ప్రభుత్వ ఖాతా నుండి

(D) భారత ఆగంతుక నిధి నుండి

**60.** 1949 లో కేంద్ర మంత్రి మండలి నిర్మాణము, కూర్పుల పైన నివేదిక సమర్పించినదెవరు ?

(A) యన్. ఆర్. పిళ్ళై

(B) జి. యస్. బాజపేయి

(C) ఎ. డి. గోర్వాలా

(D) గోపాలస్వామి అయ్యంగార్

**61.** Match the List I with List II by choosing the correct one from the codes given below :

| List – I | List – II |
|---|---|
| 1. Token cut motion | A. Demand reduced by a specified amount |
| 2. Economy cut motion | B. Demand reduced to Re.1/- |
| 3. Policy cut motion | C. Demand reduced by Re.1/- |
| | D. Demand reduced to Rs.100/- |

**Codes :**

| | 1 | 2 | 3 |
|---|---|---|---|
| (A) | B | A | C |
| (B) | D | A | B |
| (C) | A | D | C |
| (D) | A | B | C |

**62.** Developing countries depend for development fund on

(A) Recovery and Reconstruction Programme (U.S.)

(B) U.S. Aid

(C) Technical assistance from development countries

(D) I.M.F.

**61.** మొదటి జాబితానులోని అంశాలను రెండవ జాబితాలోని అంశాలతో సరియగు జవాబు కోడును ఎంచుకొని జతపరచుము

| మొదటి జాబితా | రెండవ జాబితా |
|---|---|
| 1. నామ మాత్రపు కోత తీర్మానము | A. డిమాండ్‌లోని కొంత నిర్ధేశిత మొత్తాన్ని తగ్గించడం |
| 2. పొదుపు కోత తీర్మానము | B. డిమాండ్ మొత్తాన్ని ఒక్క రూపాయికి తగ్గించటం |
| 3. విధాన కోత తీర్మానము | C. డిమాండ్ మొత్తంలో ఒక రూపాయిని తగ్గించడం |
| | D. డిమాండ్ మొత్తాన్ని 100 రూపాయలకు తగ్గించడం |

**కోడ్స్ :**

| | 1 | 2 | 3 |
|---|---|---|---|
| (A) | B | A | C |
| (B) | D | A | B |
| (C) | A | D | C |
| (D) | A | B | C |

**62.** అభివృద్ధి చెందుతున్న దేశాలు అభివృద్ధి నిధుల కొరకు దేని మీద ఆధారపడతాయి ?

(A) రికవరీ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ప్రోగ్రాం (U.S.)

(B) యు.ఎస్. ఎయిడ్

(C) అభివృద్ధి చెందిన దేశాల సాంకేతిక సహాయ కార్యక్రమ

(D) అంతర్జాతీయ ద్రవ్యనిధి

63. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these identify the code which has the correct answer.

**Assertion (A) :** Government is viewed as a command and control operation, legitimized by the political process which mandates it to act in 'the public interest'

**Reason (R) :** Public interest analysis looks at areas where markets have 'failed', seek to correct this and predicts how people would respond in each case.

**Codes :**

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true and (R) is false

(D) (A) is false and (R) is true

64. The study of a unit in its totality is called

(A) Experimental study

(B) Descriptive study

(C) Exploratory study

(D) Case Study

63. క్రింద రెండు ప్రకటనలున్నవి. ఒకటి ప్రతిపాదన (A) రెండవది హేతువు (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానముపు కోడును గుర్తింపుము.

**ప్రతిపాదన (A) :** ప్రభుత్వమంటే న్యాయబద్ధమగు రాజకీయ ప్రక్రియ ద్వారా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వ్యవహరించటానికి గాను మార్గనిర్దేశం కలిగిన ఆజ్ఞా నియంత్రణా కార్యాచరణగా చెప్పవచ్చును.

**హేతువు (R) :** ప్రజాప్రయోజనాల విశ్లేషణ మార్కెట్ వైఫల్యాలను గమనిస్తుంది. వాటిని సవరించాలని కోరుతుంది ; ప్రజలు ప్రతీ విషయం పై ఎలా స్పందిస్తున్నారో అంచనా వేస్తుంది.

**కోడ్స్ :**

(A) (A), (R) రెండూ ఒప్పు, కాగా (R), (A) కు సరియైన వివరణ

(B) (A), (R) రెండు ఒప్పు, కాగా (R) (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాగా (R) తప్పు

(D) (A) తప్పు కాగా (R) ఒప్పు

64. ఒక యూనిట్ లేక విభాగాన్ని సంపూర్ణంగా అధ్యయనం చేయడాన్ని ఇలా పిలుస్తారు

(A) ప్రయోగాత్మక అధ్యయనం

(B) వర్ణణాత్మక అధ్యయనం

(C) అన్వేషనాత్మక అధ్యయనం

(D) కేసు అధ్యయనం

**65.** The point where two axes intersect is known as

(A) X-axis (B) Y-axis

(C) Origin (D) Table

**66.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these identify the code which has the correct answer.

**Assertion (A) :** Strike by civil servants in India constitutes a breach of discipline

**Reason (R) :** A strike by government servants in India is prohibited by law.

**Codes :**

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

**67.** Shadow cabinet in Britain refers to

(A) The existence of a hung Parliament

(B) The Cabinet that is a subsidiary to the monarch

(C) The existence of a cabinet in the opposition

(D) A cabinet that is subject to the rule of law

**65.** రెండు అక్షాలు ఖండించుకొనే బిందువును ఇలా పిలుస్తారు

(A) X-అక్షం (B) Y-అక్షం

(C) ఆరంభం (D) పట్టిక

**66.** క్రింద రెండు ప్రకటనలున్నవి. ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానముకల కోడును గుర్తింపుము.

**ప్రతిపాదన (A) :** భారతదేశంలో పౌరోద్యోగుల సమ్మె క్రమ శిక్షణ ఉల్లంఘన క్రిందికి వస్తుంది

**హేతువు (R) :** భారతదేశంలో ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయడం చట్టము ద్వారా నిషేధించబడినది

**కోడ్స్ :**

(A) (A), (R) రెండూ విడివిడిగా ఒప్పు మరియు (R), (A) కు సరియైన వివరణ

(B) (A), (R) రెండూ విడివిడిగా ఒప్పు మరియు (R), (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

**67.** బ్రిటన్‌లోని ఛాయా క్యాబినెట్ దీనిని సూచిస్తుంది

(A) అనిశ్చిత పార్లమెంట్ (hung Parliament) ఉండటం

(B) రాజుకు అనుబంధమైన క్యాబినెట్

(C) ప్రతిపక్ష పార్టీలో ఉండే క్యాబినెట్

(D) సమన్యాయ పాలనకు అనుబంధమైన క్యాబినెట్

68. Which one of the following is NOT a technique of social case work ?

(A) Lobbying

(B) Interviewing

(C) Counseling

(D) Observation

69. Match the contents of List I with those in List II by choosing the correct answer code

| List – I | List – II |
|---|---|
| 1. National Commission for Women | A. 2006 |
| 2. Rashtriya Mahila Kosh (National Women Credit Fund) | B. 1999 |
| 3. Ministry of Tribal Affairs | C. 1993 |
| 4. Ministry of Women and Child Development | D. 1992 |

**Codes :**

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (A) | D | B | A | C |
| (B) | D | A | C | B |
| (C) | D | B | C | A |
| (D) | D | C | B | A |

68. క్రిందివాటిలో సామాజిక ఏకాంశ అధ్యయన పద్ధతి కానిదేది ?

(A) తనవైపు తిప్పుకొనే ప్రయత్నం లేక లాబీయింగ్

(B) ఇంటర్వ్యూ చేయడం

(C) సలహాసేవ

(D) పరిశీలన

69. క్రింద ఇచ్చిన వాటిలో సరియైన జవాబు కోడ్‌ను గుర్తించి మొదటి జాబితాలోని అంశాలను రెండవ జాబితాలోని అంశాలతో జతపర్చండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| 1. జాతీయ మహిళా కమీషన్ | A. 2006 |
| 2. రాష్ట్రీయ మహిళా కోశ్ (జాతీయ మహిళా పరపతి నిధి) | B. 1999 |
| 3. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ | C. 1993 |
| 4. స్త్రీ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ | D. 1992 |

కోడ్స్ :

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (A) | D | B | A | C |
| (B) | D | A | C | B |
| (C) | D | B | C | A |
| (D) | D | C | B | A |

**70.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these identify the code which has the correct answer.

**Assertion (A) :** The 73rd Constitutional Amendment Act is a significant landmark in the evolution of grass-root democratic institutions in the country.

**Reason (R) :** The Act brought the Panchayati Raj Institutions under the purview of justifiable part of the Constitution.

**Codes :**

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

**70.** క్రింద రెండు ప్రకటనలున్నవి. ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానముకల కోడును గుర్తింపుము.

**ప్రతిపాదన (A) :** దేశంలో స్థానిక ప్రజాస్వామ్య సంస్థల పరిణామ క్రమంలో 73 వ రాజ్యాంగ సవరణ చట్టం ఒక ప్రధాన మలుపు

**హేతువు (R) :** ఈ చట్టం పంచాయితీరాజ్ సంస్థలకు రాజ్యాంగపరిధిలోకి తెచ్చి ఒకపటిష్టమైన స్థానాన్ని కల్పించింది.

**కోడ్స్ :**

(A) (A), (R) రెండూ విడివిడిగా సరియైనవి మరియు (R), (A) కు సరియైన వివరణ

(B) (A), (R) రెండూ విడివిడిగా సరియైనవే మరియు (R), (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) సరియైనది కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

**71.** Municipal area means the territorial area of municipality as is notified by

(A) Governor

(B) Municipal Commissioner

(C) Municipal Council

(D) State Cabinet

**71.** మున్సిపల్ (పురపాలక) ప్రాంతం అనగా కింద పేర్కొన్న వారితో ప్రకటించబడిన ఒక భౌగోళిక ప్రాంతం

(A) గవర్నర్

(B) పురపాలక కమీషనర్

(C) పురపాలక కౌన్సిల్

(D) రాష్ట్రకాబినెట్

72. Match the contents of List I with those in List II by choosing the correct answer code.

| List – I | List – II |
|---|---|
| 1. Hawthorne experiments | A. John Gaus |
| 2. Mental Revolution | B. Henri Fayol |
| 3. Principles of organization | C. F. W. Taylor |
| 4. Ecological Approach | D. Roethlisberger |

**Codes :**

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (A) | A | B | C | D |
| (B) | B | A | D | C |
| (C) | D | C | A | B |
| (D) | D | C | B | A |

73. Dror's optimal model is a fusion of the

(A) Economically rational model with extra rational model

(B) Extra-rational model with input-output model

(C) Economically rational model with incremental model

(D) Incremental model with public choice model

72. సరియైన కోడును గుర్తించి జాబితా I లోని అంశాలను జాబితా II లోని అంశాలతో జతపరచుము.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| 1. హాతోర్న్ ప్రయోగాలు | A. జాన్ గాస్ |
| 2. మానసిక విప్లవం | B. హెన్రీఫేయల్ |
| 3. వ్యవస్థ నియమాలు | C. ఎఫ్.డబ్ల్యు. టేలర్ |
| 4. ఆవరణ దృక్పథం | D. రోథ్లిస్ బర్గర్ |

కోడ్స్ :

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (A) | A | B | C | D |
| (B) | B | A | D | C |
| (C) | D | C | A | B |
| (D) | D | C | B | A |

73. డ్రార్ అభిలషణీయ నమూన వీటి సమ్మేళనం

(A) హేతుబద్ధేతర నమూనతో కూడిన ఆర్థిక హేతుబద్ధ నమూన

(B) ఉత్పత్తి–ఉత్పాదక నమూనాతో కూడిన హేతుబద్ధేతర నమూన

(C) అంచెలంచెల నమూనాతో కూడిన హేతుబద్ధేతర నమూనా

(D) ప్రజాభీష్టనమూనాతో కూడిన అంచెలంచెల నమూన

**74.** Public choice is concerned with 'Pareto Optimity', a concept developed by an economist

(A) Adam Smith

(B) Freidman

(C) William Pareto

(D) Vilfredo Pareto

**75.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these identify the code which has the correct answer code.

**Assertion (A) :** The whole idea of span of control has come under scrutiny in recent times.

**Reason (R) :** The increasing use of automation in administration, the I.T. revolution and the growing role of specialists are the factors responsible for it.

**Codes :**

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true and (R) is false

(D) (A) is false and (R) is true

**74.** ప్రజాభీష్టత భావన 'పేరటో ఆప్టిమిటి' భావనతో ముడిపడి ఉంది. ఈ భావనను అభివృద్ధి పరచిన ఆర్థికవేత్త పేరు

(A) ఆడమ్‌స్మిత్

(B) ఫ్రీడ్‌మెన్

(C) విలియం పేరటో

(D) విల్‌ఫ్రెడో పేరటో

**75.** క్రింద రెండు ప్రకటనలున్నవి. ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానముగల కోడును గుర్తింపుము.

**ప్రతిపాదన (A) :** నియంత్రణావధి భావన సొంతం ఇటీవలి కాలంలో నిశ్శిత పరిశీలనకు గురికాబడింది.

**హేతువు (R) :** పాలనలో యాంత్రీకరణ పెరగడం, సమాచార సాంకేతిక విప్లవం, విషయ నిపుణుల పాత్ర పెరగడం వంటివి దీనికి ప్రధాన కారణం.

**కోడ్స్ :**

(A) (A) మరియు (R) రెండూ విడివిడిగా సరియైనవే మరియు (R), (A) కు సరియైన వివరణ

(B) (A) మరియు (R) రెండూ విడివిడిగా సరియైనవే కాని (R) (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) సరైనది మరియు (R) తప్పు

(D) (A) తప్పు మరియు (R) సరైనది

**Space for Rough Work**

**Space for Rough Work**